01ATP06F_01ATP06F.qxd 06-10-2024 PM 11:14 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 07 అక్టోబర్ 2024 పేజీలు : 04

# టిటిడి డైరీ ఆవిష్కరణలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- కేంద్ర మంత్రి భూపతితరాజు శ్రీనివాస్ శర్మతో కలిసి డైరీ ఆవిష్కరణ



టిటిడి డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

ప్రతి ఏటా భక్తులు ఎంతో ప్రాముఖ్యతగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి డైరీ ఆవిష్కరణలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 3వ రోజు అయిన ఆదివారం ఉదయం స్వామివారి సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వైకుంఠ వాసుడు సింహవాహనంపై మాడ వీధుల్లో విహరించారు. ఈ ఊరేగింపులో కేంద్ర మంత్రి భూపతి రాజు, శ్రీనివాస్‌వర్మ, టిటిడి ఈఓ శ్యామలరావు, జేఈఓ వెంకయ్యచౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం డైరీని ఆవిష్కరించారు. స్వామివారి డైరీ ఆవిష్కరణలో పాల్గొనడం నా అదృష్టమని ఈ ఏడాది క్యాలెండర్ చాలా అద్భుతంగా ఉందన్నారు.

### చెన్నేకొత్తపల్లి రామగిరి మండలాల రైతులకు

# కరెంటు ట్రాన్స్‌ఫార్మర్స్ అందజేత

- రైతులకు కరెంట్‌కష్టాలు రానివ్వం - అడిగిన వెంటనే విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు వచ్చేలా చూస్తాం

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హామీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాల రైతులకు అడిగిన వెంటనే ట్రాన్స్ ఫార్మర్లను ఎమ్మెల్యే సునీత ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో రైతులకు కరెంటు కష్టాలు లేకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గత కొన్ని రోజులుగా ట్రాన్స్ ఫార్మర్ల కోసం నిరీక్షిస్తున్నరైతులకు ఎమ్మెల్యే సునీత చొరవతో ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయి. చెన్నేకొత్తపల్లి మండలానికి 33, రామగిరి మండలానికి 27 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయి. వీటిని ఆదివారం ఎన్ఎస్ గేట్ సబ్‌స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత చేతులు మీదుగా పంపిణీ చేశారు. రెండు మండల కేంద్రాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ట్రాన్స్‌ఫార్మర్ల కోసం రైతులు సంవత్సరాల తరబడి విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి చూశామన్నారు. కేవలం వైసీపీ సానుభూతి పరులకు మాత్రమే ట్రాన్స్‌ఫార్మర్లు వచ్చేలా అప్పుడున్న నాయకులు ఒత్తిడి తెచ్చారన్నారు. కానీ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలు చూడకుండా ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాకనే పెండింగ్‌లో ఉన్న వారికి ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. కరువు ప్రాంతమైన అనంతలో రైతులు ఎన్నో వ్యయప్రయాసాల కోర్చి పంటలు సాగుచేస్తుంటారని, అలాంటి వారికి కరెంట్ సమస్యలతో పంటలు ఎండిపోవడం సరికాదన్నారు. రైతులు సమస్య తెలియజేసిన వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. ఇంకా విద్యుత్ పరికరాలు అవసరమైన వాటిని



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

సకాలంలో అందించాలన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు కూడా క్రమ సంఖ్య ఆధారంగా ఇవ్వాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పార్టీల పక్షపాతం లేకుండా రైతులకు విద్యుత్ శాఖ అధికారులు పని చేయాలని పరిటాల సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఉచిత ఇసుక విధానం అమలు

- మార్చి 2025వరకు ఇసుక పంపిణీపై ప్రణాళికలు సిద్ధం చేశాం

-పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

-ఎన్‌ఫోర్స్‌మెంట్ మరింత బలోపేతం చేస్తాం

-జిల్లా ఎస్పీ జగదీష్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

జిల్లాలో పకడ్బందీగా ఉచిత ఇసుక విధానం అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉచిత ఇసుక విధానం అమలుపై జిల్లా ఎస్పి జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఇసుక రీచ్‌లు వర్షాకాలం వల్ల పనిచేసేందుకు వీలు వుండేది కాదని అక్టోబర్ 15 తరువాత జిల్లాలో ఉన్న 5 ఇసుక రీచ్‌లు మాన్యువల్ ఆపరేషన్‌లో వుంటాయన్నారు. ఎవరికైనా పట్టా భూమిలో ఇసుక రీచ్‌లు వుంటే ఇసుకను డికాస్ట్ చేసి ఉపయోగించుకోవచ్చని, వినియోగదారులకు ఇవ్వాలనుకుంటే తమ దృష్టికి తీసుకరావాలని, వాటిని వాడుకలోకి తీసుకొస్తామన్నారు. ఇసుకను బట్టి రాబోయే 2025 మార్చి వరకు ఇసుక పంపిణీపై ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రవాణా చార్జీల ధర ఒక్కో జిల్లాలో ఒక్కో రకంగా వుందని అందరి నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకుని రాష్ట్రం మొత్తం ఒక యూనిఫాం రేట్లను ఇవ్వడం జరిగిందని, ఇందుకు సెప్టెంబర్ 14న జిఓ 52 ఇవ్వడం జరిగిందన్నారు. రవాణా చార్జీలకు సంబంధించి 0-10 కిలోమీటర్లకు ట్రాక్టర్‌కు (4.5 మెట్రిక్ టన్నులు) 13.5 రూపాయలు, 6 టైర్‌కు (10 మెట్రిక్ టన్నులు) 10.7 రూపాయలు, 10/12 టైర్ వాహనాలు (18/30 మెట్రిక్ టన్నులు) 9.4 రూపాయలను నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే 10-20 కిలోమీటర్లకు ట్రాక్టర్‌కు (4.5 మెట్రిక్ టన్నులు) 12.8 రూపాయలు, 6 టైర్‌కు (10 మెట్రిక్ టన్నులు) 10.2 రూపాయలు, 10/12 టైర్ వాహనాలు (18/20 మెట్రిక్ టన్నులు) 8.9 రూపాయలను నిర్ణయించడం జరిగిందన్నారు. ఇసుక బుకింగ్‌కు సంబంధించి ఏపి శాండ్ మేనేజ్‌మెంట్ సిస్టం ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగిందన్నారు. ఆన్‌లైన్‌లో ఇసుక కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. వారానికి ఒకసారి బుక్ చేసుకోవచ్చని, టికెట్ బుకింగ్ తత్కాల్ సిస్టం లాగా ఇది వుంటుందన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలైన నిల్వ, బ్లాక్ మార్కెటింగ్, రీసైకిల్ చేయడం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా గ్రీవెన్స్ రీడ్రసెల్ ఆఫీసర్ మైన్స్, జియాలజీ డిడిని నియామకం చేయడం జరిగిందని శాండ్ నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్‌ను నియమించామన్నారు. సిస్టంపై వినియోగదారులు అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పి జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్‌పై రోజు వారిగా కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతోందన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ మరింత బలోపేతం చేస్తామన్నారు. మండల స్థాయిలో ఎస్హెచ్ఓ, తహశీల్దార్లు సమన్వయంతో పని చేయడం జరుగుతోందని జిల్లా స్థాయిలో జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డయల్ 100, 102కు ఫోన్ చేసి ఎక్కడైనా అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతుంటే ఫిర్యాదులు చేయవచ్చని ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ మాట్లాడుతూ జిల్లాలో జుంజురాంపల్లి ఇసుక రీచ్ ఈ రోజుకు క్లోజ్ అవుతుందని రేపటి నుండి కనేకల్ మండలంలోని రచ్చుమర్రి స్టాక్ పాయింట్ మొదలవుతుందన్నారు. జిల్లాలో యల్లనూరు మండలంలోని చిలమకూరు ఇసుక రీచ్ మొదట ప్రారంభించడం జరుగుతుందన్నారు. యల్లనూరు మండలంలోని చిలమకూరు ఇసుక రీచ్, గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు ఇసుక రీచ్ కంబదూరు మండలంలోని కర్తనపల్లి ఇసుక రీచ్, బ్రహ్మసముద్రం మండలంలోని అజయ్‌దొడ్డి ఇసుక రీచ్, కనేకల్ మండలంలోని రచ్చుమర్రి ఇసుక రీచ్‌లో 2,02, 716 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో వుందని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఏజి ఆదినారాయణ, తాడిపత్రి ఏబి ఓబుల్‌రెడ్డి, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

### మద్యం దుకాణాల రేసులో

# అధికార పార్టీ నేతలదే హవా..!

-ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 7 మద్యం దుకాణాలు

-ఉరవకొండ మండలానికి 5, విడపనకల్లు మండలానికి 2 దుకాణాలు

-ఈనెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులకు అవకాశం




**ఉరవకొండ, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

మద్యం దుకాణాల దక్కించుకోవడంలో కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం పార్టీ నేతల మధ్యే తీవ్ర పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. ఇదివరకు ఈ వ్యాపారంలో ఉన్న నాయకులు మద్యం దుకాణాలను దక్కించుకోవడానికి చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. లక్కీ డ్రాలో తమకే మద్యం దుకాణాలు దక్కేలా పకడ్బందీగా, సిండికేట్‌గా ఏర్పడి ఒక దుకాణానికి 10 దరఖాస్తులకు తక్కువ కాకుండా వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష పార్టీల నుండి మద్యం దుకాణాలకు పోటీపడే వారు కూడా ఉండగా తమ ప్రభుత్వంలేని సమయంలో మద్యం దుకాణం దక్కించుకున్నా నడుపుకోవడానికి ఇబ్బందులు తప్పవని దరఖాస్తు చేసుకోవడానికి కొందరు వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మద్యం విధానంలో భాగంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉరవకొండ స్టేషన్ పరిధిలో 7 ప్రైవేటు మద్యం దుకాణాలు ఏర్పాటు కానున్నాయి. ఇందులో ఉరవకొండ మండలానికి 5, విడపనకల్లు మండలానికి 2 మద్యం దుకాణాలను మంజూరు చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దశలవారిగా మద్య నిషేదం అమలు చేస్తామంటూ ప్రైవేటు మద్యం దుకాణాలను పూర్తిగా రద్దుచేసి కేవలం ప్రభుత్వ మద్యం దుకాణాలను మాత్రమే నడిపిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గత ప్రభుత్వంలో ఉరవకొండ పట్టణంలోని లత్తవరం రోడ్డులో 2 దుకాణాలు, సాయినగర్ సమీపంలో ఏయిర్‌టెల్ టవర్‌వద్ద ఒక దుకాణం, ఆమిద్యాల గ్రామంలో ఒకటి, విడపనకల్లు మండలంలో విడపనకల్లులో ఒకటి, పాల్తూరులో ఒక మద్యం దుకాణం (మొత్తం 6 దుకాణాలు) ఉండేది. అయితే కూటమి ప్రభుత్వంలో ఉరవకొండ మండలానికి ఒక మద్యం దుకాణం పెంచి 5 మద్యం దుకాణాలను, విడపనకల్లు మండలంలో ఇదివరకటి తరహాలోనే 2 మద్యం దుకాణాలను కేటాయించింది. ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఒక మద్యం దుకాణానికి మొదటి ఏడాదికి 65 లక్షల రూపాయలు లైసెన్సు ఫీజుగా నిర్ణయించి రెండు సంవత్సరాల కాల పరిమితికి దరఖాస్తులను ఆహ్వానించింది. ఒక మద్యం దుకాణానికి దరఖాస్తు చేసుకోవాలంటే దరఖాస్తుదారు తిరిగిరాని మొత్తం (నాన్ రిఫండబుల్) 2 లక్షల రూపాయలు డీడీ తీసేలా నిబంధనలను అమలు చేస్తోంది. మద్యం దుకాణాల కోసం ఈనెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఆన్‌లైన్‌తో దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించగా ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్‌లో దరఖాస్తుల సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఎక్కడి నుండైనా దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉండగా 2 లక్షల రూపాయలు డీడీ తీసిన వారు తప్పనిసరిగా సదరు డీడీను ఎక్సైజ్ స్టేషనలో వెరిఫికేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. యుపీఐ యాప్‌లు, నెట్ బ్యాంకింగ్ ద్వారా దరఖాస్తు ఫీజు చెల్లించాల్సి వారు అంతా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు సమర్పించవచ్చని అధికారులు చెబుతున్నారు.

**ఊరిబయట ఉన్న మద్యం దుకాణాల్లో ఊళ్లోకి:**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం విధానంలో భాగంగా మద్యం దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు మండలాల్లో ఎక్కడైనా (పట్టణం లేదా గ్రామీణ ప్రాంతం) మద్యం దుకాణాలు పెట్టుకునే వెసులుబాటు కల్పించడంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రభుత్వమే నడిపిన మద్యం దుకాణాలు ఊరి బయట ఉండగా ఇప్పుడు ఊళ్లోకి రానున్నాయి. బడికి, గుడికి, వైద్యశాలలకు కేవలం 100 మీటర్ల దూరంలో ఎక్కడైనా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కల్పించారు. ప్రభుత్వం మద్యం దుకాణాలను గత ప్రభుత్వం మాదిరిగానే ఊరి బయట ఏర్పాటు చేసుకునేలా నిబంధనలు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. మద్యం దుకాణాలు ఊళ్లోకి వస్తే శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం కావడమే కాకుండా మహిళలు, యువతులు, విద్యార్థినులు ఇబ్బందులు పడక తప్పదని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

**12వ తేదీ నుండి కొత్త మద్యం దుకాణాలు:**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 12వ తేదీ నుండి కొత్త మద్యం దుకాణాలు ఏర్పాటవుతాయని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉరవకొండ సీఐ ఆర్.రవిచంద్ర తెలిపారు. ఆదివారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. ఈనెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగనుండగా 11న అనంతపురం కలెక్టరేట్‌లోని రెవిన్యూ భవనంలో దరఖాస్తుదారుల సమక్షంలో లక్కీ డ్రా తీసి మద్యం దుకాణాల కేటాయింపు జరుగుతుందన్నారు. మద్యం దుకాణం దక్కించుకున్న వారికి రెండు 2 సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని మొదటి సంవత్సరం లైసెన్సు ఫీజు 65 లక్షల రూపాయలుకాగా రెండవ ఏడాది 71.5 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మద్యం దుకాణాలను వారికి కేటాయించిన మండలంలో ఎక్కడైనా పెట్టుకునే వెసులుబాటు కల్పించబడిందని వివరించారు. ఇప్పటివరకు ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ ద్వారా 9 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని వివరించారు.



సీఐ ఆర్.రవిచంద్ర

# రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన లేదు

- తాలిబన్ పాలన కొనసాగుతోంది.. మాజీ ఎంపి గోరంట్ల మాధవ్



మాట్లాడుతున్న గోరంట్ల మాధవ్

**అనంతపురం సిటీ, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన లేదని, తాలిబన్‌పాలన కొనసాగుతోందని మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాలుగు నెలల కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు పాలిచ్చే ఆవును వదిలి తన్నే మూడు గాడిదలను తెచ్చుకున్నామని వాపోతున్నారన్నారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగా వెళ్లి 22 ఎంపీలు, 151 ఎమ్మెల్యేలు గెలిచారన్నారు. ఐదేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి అందించి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారన్నారు. అయితే వైఎస్ జగన్ పిల్లల వద్దకు వెళ్తుంటే పాస్ పోర్టు లాక్కున్నారని, తిరుమలకు వెళ్తుంటే దాడులు చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఇంటిలో ఉంటే ఇంటిపై దాడులు చేసే ప్రయత్నం చేస్తున్నారని, బెంగుళూరు వెళ్తే పారిపోయారంటూ మాట్లాడుతూ వికృత ఆనందాన్ని టీడీపీ నేతలు పొందే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చంద్రబాబు వస్తే అయితే అతి వృష్టి లేదంటే అనావృష్టి వస్తాయని నానుడి ఉందని, నాలుగు నెలల పాలనలోనే కొన్ని ప్రాంతాల్లో అతి వృష్టి, కొన్ని ప్రాంతాల్లో అనావృష్టి ప్రాంతాలు నెలకొని ఆయనపై ఉన్న నానుడి నిజమైందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో హత్యలు, హత్యాయత్నాలు, దాడులు కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ కొనసాగుతున్నాయని, విమర్శించారు. తమ పార్టీ నేతలను దాడులకు గురైన బాధితులను పరామర్శించేందుకు తమ పార్టీ అధినేత జగన్ వెళ్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టిడిపి పాలన పట్ల టిడిపికి ఓటు వేసిన వారు కూడా అసహించుకుంటున్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉందని రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, పోలవరం వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించకుండా దాడుల సంస్కృతిని కొనసాగిస్తున్నారన్నారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన నిరుద్యోగ భృతి, సూపర్ సిక్స్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉద్యోగాల కల్పన వంటివి అమలు చేయకుండా, లడ్డు నెయ్యిల పేరుతో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా సత్యవాక్కు పేరిట హిందూ బావాజాలాన్ని హిందూ ఓట్ల కోసం అణగదొక్కే ప్రయత్నం పవన్ కళ్యాణ్ చేస్తున్నారన్నారు. వాస్తవానికి సత్యవాక్కు కాలానికి అనుగుణంగా మారుతుంటాయని పురానాలు చెబుతున్నారన్నారు. పాలకుడు సంక్షేమం కోసం ప్రయత్నం చేయడం, ప్రజలను కాపాడుకోవడం, నాటి సత్యవాక్కులో ఉందన్నారు. అయితే మారిన కాలానికి అనుగుణంగా మత ప్రసక్తి లేని లౌకిక వాదానికి కట్టుబడటం నేటి సనాతన ధర్మం అన్నారు. సనాతన హిందూ ధర్మం కాపాడటానికి అనేక ధర్మపీఠాలు పని చేస్తున్నాయని, సర్వమతం దేశ సంస్కృతి అన్నారు. పవన్ కళ్యాణ్ విదేశీ భార్యను చేసుకుని సనాతన ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఆత్మపరిశృలన చేసుకుని మాట్లాడాలని సూచించారు. పవన్‌కళ్యాణ్ సనాతన ధర్మాన్ని వీడి గతంలో ఆయన చెప్పిన సుగాలి ప్రీతి కేసు ఏమైందని, 30వేల మంది మహిళల అదృశ్యం ఆచూకీ ఏమైందని, ఉచ్చుమర్రి చిన్నారి కేసు ఏమైందని, మదన పల్లి చిన్నారి హత్య, మీ ప్రభుత్వం ఏమి చేస్తోందని, ఇచ్చిన హామీల అమలు ఏమయ్యాయో వాటిని పరిష్కరించే దిశగా పని చేస్తే బాగుంటుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో మహిళా హోం మంత్రి ఉన్నా మహిళలకు న్యాయం జరగడం లేదన్నారు. జిల్లాలో ధర్మవరంలో కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి జైలులో ఉన్న కార్యకర్తలను పరామర్శించేందుకు వెళ్తే దాడిచేసే ప్రయత్నం చేశారని, తాడిపత్రికి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, టిడిపి దౌర్జన్యాలకు నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడరని పార్టీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో వైసీపీ నేతలు ముత్యాలు, కుంటిమద్ది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరదబాధితుల సహాయార్థం 2 ➤
రూ.25 లక్షల నగదు, 71టన్నుల ఆహారధాన్యాలు
రేషన్ గోడౌన్లలో తూకాల గోల్‌మాల్ 4 ➤
మార్కెట్ వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించే కథలు

02ATP06_02ATP06.qxd 06-10-2024 PM 11:05 Page 1



## ఐక్యతతో అభివృద్ధి సాధించుకుందాం....

### ఆంధ్రప్రదేశ్ ఆర్టిఐ కమీషనర్ సున్‌కుమార్ చావలి....



గోపినాథ్ సన్మానిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

**పెనుకొండ, అక్టోబర్ 06 ప్రభాతవార్త:**
ఐక్యతతో అభివృద్ధి సాధించుకుందామని ఆంధ్రప్రదేశ్ ఆర్టిఐ కమిషనర్ సునీల్‌కుమార్ చావలి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెనుకొండ పట్టణ సమీపంలో త్రిపుర రిసార్ట్స్‌లో ఆదివారం జరిగిన మాదిగల ఆత్మీయ కలయిక 9వ వార్షికోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. మాదిగలు ఐక్యతతో ఉంటూ విద్యా, రాజకీయ, ఆర్థిక రంగాలలో ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు ఫౌండేషన్ కమిటి సభ్యులు డాక్టర్ గోపీనాథ్(ఆస్ట్రేలియా) ఫౌండేషన్ అభివృద్ధికి రూ.25వేలు చెక్కును ఫౌండేషన్ అధ్యక్షులు అజిత్ కటికలకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు గోపినాథ్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు ఫౌండేషన్ సభ్యులు గోపినాథ్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్పి మదనపల్లి పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సొసైటి సభ్యులు, స్థానిక మాదిగ ఉద్యోగుల సమైక్య సభ్యులు ఉలవల నాగరాజు, పోతులయ్య, ఆశావాది సుధామకీర్తి, గ్లోబల్ ఇన్ఫార్మ్ సతీష్‌కుమార్, మారెప్ప, పలు జిల్లాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## అనాథ దివ్యాంగునికి ట్రైసైకిల్ అందజేత

**గోరంట్ల, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



దివ్యాంగునికి ట్రైసైకిల్ అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల మండలం పాల సముద్రం గ్రామంలో హరిజన వాడకు చెందిన తల్లిదండ్రులు లేని ఓ అనాథ దివ్యాంగుడైన నవీన్‌కు ఉచితంగా ట్రైసైకిల్‌ను అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దేవాంగం జగదీష్. నవీన్ నడవడానికి ఇబ్బందిపడుతున్నాడన్న విషయం తెలుసుకున్న జగదీష్ స్పందించి అతనికి మూడు చక్రాల సైకిల్‌ను అందచేశారు. దీంతో గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలియచేశారు.

## శ్రీలలితాదేవి అలంకారంలో దుర్గాదేవి

**లేపాక్షి, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా వీరభద్రస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గాదేవి శ్రీలలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని, వీరభద్రస్వామిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ నరసింహమూర్తి, రామానందన్ మిత్రులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**అమరాపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



మృతి చెందిన మల్లప్ప

మండలంలోని హేమావతి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో నివాసం వుంటున్న మల్లప్ప (61) అనే వ్యక్తి కడుపునొప్పి తాళలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ రామాంజినేయులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు గత రెండు సంవత్సరాలుగా కడుపునొప్పితో మల్లప్ప బాధపడుతున్నాడన్నారు. ఉన్నట్లుండి ఆదివారం కడుపునొప్పి తీవ్రం కావడంతో ఆ బాధను భరించలేక ఇంటిలో ఎవరూలేని సమయంలో ఇంటి వారపాకుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

## ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**అగళి, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



ప్రమాదానికి గురైన కారు, ద్విచక్ర వాహనం

మండల కేంద్రమైన అగళి జాతీయ రహదారిలో నర్సాంబుది వైపు నుంచి వస్తున్న కారు అగళి వైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో హనుమనపల్లికి చెందిన బాలకృష్ణ (40) ఎంపిటిసిగా పోటీ చేసిన వ్యక్తికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. చెవిలో రక్తం కారడంతో అపస్మారక స్థితిలోకి చేరారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో హుటాహుటిన కర్ణాటక రాష్ట్రం తుమకూరు ఆసుపత్రికి తరలించారు. హైవే రోడ్డుకు అడ్డంగా దుకాణాలు పెట్టడం, వాహన దారులకు ఇబ్బంది కరంగా ఏర్పడిందని మండల ప్రజలు అంటున్నారు. అతనికి మెరుగైన చికిత్సలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## లలితా త్రిపుర సుందరిగా కన్యకపరమేశ్వరి

**తాడిమర్రి, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

దసరా ఉత్సవాలలో భాగంగా ఆదివారం కన్యకా పరమేశ్వరి దేవి లలితాత్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయాన్నే అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి, పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి కుంకుమార్చన, లలితా సహస్రనామార్చన, మహా మంగళ హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు గ్రామాల నుంచి ఆర్య వైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రోడ్డుపై గుంతలు పూడ్చిన సీఐ రాజ్‌కుమార్



ప్రధాన రహదారిపై గుంతలను పూడ్చించి మానవత్వం చాటుకున్న సిఐ రాజ్‌కుమార్

**మడకశిర టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త**
మడకశిర పట్టణంలోని అంబేద్కర్‌సర్కిల్, పెనుకొండ రోడ్డులోప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడటంతో రోడ్డుపై ప్రయాణం వాహన చోదకులకు, బాటసారులకు నరక ప్రాయంగా మారింది. రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో తరచూ వాహన దారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. ఈ విషయంపై మడకశిర రూరల్ సిఐ రాజ్‌కుమార్ స్పందించారు. సీఐ రాజ్‌కుమార్ పట్టణంలోని కాంట్రాక్టర్‌తో కలిసి ట్రాక్టర్ల ద్వారా జెల్లీ సిమెంట్‌ను తెప్పించి గుంతలు పడిన చోట రోడ్డుపై జెల్లీ, సిమెంట్‌ను కలిపి పోసి గుంతలను పూడ్చారు. రోడ్డుపై గుంతలను పూడ్చించిన రూరల్ సిఐ రాజ్‌కుమార్‌కు వాహనదారులు, స్థానికులు అభినందిస్తున్నారు. సిఐ రాజ్‌కుమార్ సామాజిక స్ఫూర్తికి మడకశిర నియోజకవర్గ ప్రజలు సెల్యూట్ చేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అగళి సంత ప్రారంభం




సంతలో వ్యాపారం చేస్తున్న జడ్పిటిసి

**అగళి, అక్టోబర్ 6 ప్రభాతవార్త**
అగళి సంత మార్కెట్ కోవిడ్ వలన నిలిచిపోయి నాలుగేళ్లు అయింది. సదరు విషయమై పలు మార్లు వార్తలో కథనాలు ప్రచురితం అయ్యాయి. అందుకు స్పందించిన ప్రజా ప్రతినిధులు, సర్పంచు, అధికారులు అగళి సంతను పునఃప్రారంభజంచడానికి విచ్చేసి అన్ని సౌకర్యాలను కల్పించారు. ఆదివారం రోజు అగళి సంత పునఃప్రారంభమైంది. అగళి సంతలో సర్పంచు లక్ష్మమ్మ హనుమంతరాయప్పతోపాటు జడ్పిటిసి ఉమేష్, రమేష్, కార్యదర్శి రంగనాథ్ తదితరులు సంత మార్కెట్ ప్రారంభించిన అనంతరం వివిధ అంగళ్లలో వస్తువులను కొనుగోలు చేశారు. ఇక నిరంతరం అగళి సంత కొనసాగుతుందని వారు తెలిపారు.

## శుభకార్యానికి హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



శుభకార్యానికి హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, అక్టోబర్ 6 ప్రభాతవార్త**
మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి వివాహ, వివిధ శుభకార్యాలయాలకు హాజరయ్యారు. ఇరిగేపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ మనుమని నామకరణ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం హిరియూరు గ్రామానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అదే విధంగా మరో వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



మాట్లాడుతున్న సిఐ రాజ్‌కుమార్

**మడకశిర టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త**
మడకశిర నియోజకవర్గంలో మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ రాజ్‌కుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని సర్కిల్ పోలీసు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో రూరల్ సిఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మట్కా, గ్యాంబ్లింగ్ నిర్వహించినట్లు సమాచారం తెలిస్తే వదిలే ప్రసక్తి లేదన్నారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే అలాంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

## శ్రీలలితపరమేశ్వరి అలంకారంలో అమ్మవారు

**చిలమత్తూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని దిగువబస్టాండ్ శివాలయం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు శ్రీలలితపరమేశ్వరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహామంగళహారతి, లలిత సహస్రనామ పారాయణము, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని శ్రీలలితపరమేశ్వరిగా అలంకరించి పూజలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు గరుడ వినాయక సేవాసమితి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందచేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## నేడు పెనుకొండలో మంత్రి ప్రజాధర్బార్

**పెనుకొండ, అక్టోబర్ 06 ప్రభాతవార్త:**



నియోజకవర్గ కేంద్రమైన పెనుకొండ పట్టణంలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, చేనేత జౌలిశాఖ మంత్రివర్యులు ఎస్.సవిత ప్రజా ధర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ధర్బార్ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు వారి సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారం అక్కడిక్కడే పరిష్క రించేలలా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఒక్కొక్క సోమవారం ఒక్కొక్క మండల కేంద్రంలో ప్రజా ధర్బార్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఆయా మండలాల ప్రజల సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకు రావాలన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ప్రజలు ఎలాంటటి సమస్యలు లేకుండా శాంతియుతంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న రాప్తాడు ఎమ్మెల్యే



అమ్మవారిని దర్శించుకుంటున్న పరిటాల సునీత కుటుంబ సభ్యులు

**రామగిరి, అక్టోబర్ 6 ప్రభాతవార్త**
స్వస్తిశ్రీ క్రోది నామ సంవత్సరం, దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వెంకటాపురంలో కొలువైన శ్రీ యల్లమ్మ అమ్మవారు ఆదివారం లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా కుటుంబ సభ్యులతో కలిసి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దర్శించుకున్నారు.

## ఆర్టిసి ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఆర్టిసి ఉద్యోగులు

ఆర్టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా అధికారులు జఠినం చేయడం సరియైన పద్ధతి, సమంజసం కాదనిజిల్లా అధ్యక్షులు నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రీజినల్ కమిటీ పిలుపు మేరకు ఆర్టిసి ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలియజేశారు. అనంతరం నాగార్జునరెడ్డి, డిపో కార్యదర్శి ముస్తఫా మాట్లాడుతూ.. ధర్మవరం డిపోలో సత్యసాయి జిల్లాలోని అన్ని డిపోల కంటే ఓవర్ టైం డ్యూటీల శాతం ఎక్కువగా ఉందని, అందువల్ల పనిభారం పెరిగి పోయిందని పలు మార్లు మెమొరాండం ద్వారా డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించమని చర్చలు జరిపినప్పటికీ పరిష్కారం లేదని తెలిపారు. సమస్య పరిష్కారంపై చొరవ చూపకుండా పై అధికారులు ఏ విధంగా ఆదేశిస్తే అదే విధంగా అమలు పరిచి సమస్యను పరిష్కరించకుండా జఠిలం చేయడం పద్ధతిక ఆదని తెలిపారు. సమస్యను పరిష్కరించిన పక్షంలో నిరవదిక ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని డిఎంకు తెలిపి, రీజనల్ కమిటీ పిలుపు మేరకు మా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు, బాబు, తిరుమలేష, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు తోటి లలితా దేవి అలంకరణ అమ్మవారు

**బెలుగుప్ప, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



బెలుగుప్ప మండల కేంద్రంలో వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో ఆదివారం రోజు ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళా సభ్యులు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పసుపుతోటి లలితదేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమార్చన, హోమాలు, ప్రత్యేక అభిషేకాలు, పూజలు, నిర్వహించి వచ్చిన భక్తాదులంతా భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కులను తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులందరికీ ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు. అందులోభాగంగా బూదిగుమ్మ రామసాగ్రంలో పద్మావతి అమ్మవారిని శారద పరమేశ్వర అలంకరణలో ఆలయ అర్చకులు ప్రత్యేక అలంకరణతో అమ్మవారిని దర్శనమిస్తూ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌకధాన్యపు డిపోను ప్రారంభించిన దేవినేని ధర్మతేజ

**కుందుర్పి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



చౌకధాన్యపు డిపోను ప్రారంభిస్తున్న దృశ్యం

కుందుర్పి మండల పరిధిలో అప్పులేపల్లి గ్రామంలో కుందుర్పి ఇన్‌చార్జ్ దేవినేని ధర్మతేజ అప్పులేపల్లి గ్రామానికి చేరుకొని కార్యకర్తలతో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ.. కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణం ప్రారంభించుటకు కార్యకర్తలతో కాలి నడకతో ఒక కిలోమీటర్ చౌకధాన్య దుకాణంకు 37వ దుకాణం టిడిపి దేవినేని ధర్మా తేజ చేతులపై ఆదివారం ప్రారంభించారు. అదే విధంగా కార్యకర్తలు ధర్మతేజకి పూలమాలలు వేసి సన్మానం చేశారు. అప్పులేపల్లి సీనియర్ టిడిపి పార్టీ నాయకుడు వీరుపాక్షి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ధర్మతేజ పలకరించారు. ధర్మతేజకి టిడిపి కార్యకర్త వీరుపాక్షి వారి కుటుంబ సభ్యులు కండువా వేసి పూలమాలలు వేసి మర్యాద పూర్వకంగా గౌరవించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పూర్వపు విద్యార్థులు

**కంబదూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త**
కంబదూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకే చోట చేరి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని తమ జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు.

## ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిప్యూటి కమీషనర్



అధికారులకు సూచనలు ఇస్తున్న డిప్యూటి కమీషనర్ నాగముద్దయ్య

**హిందూపురం టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త**
హిందూపురం ఎక్సైజ్ స్టేషన్‌ను ఆదివారం ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ నాగముద్దయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధిలో గల 11 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ఇందులో ఎవరైనా పాల్గొని దరఖాస్తులు చేయవచ్చున్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన చేసుకోవచ్చున్నారు. ఒక వ్యక్తి సదరు దరఖాస్తుదారుడు తన ప్రతినిధి గాను ఇంకొక వ్యక్తిని నియమించుకోవచ్చని తెలిపారు. మద్యం దుకాణాలకు సంబంధించి టెండర్ ప్రక్రియపై సంబంధిత అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం స్టేషన్‌లోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ మునిస్వామి, జిల్లా అధికారి గోవిందనాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహ, హిందూపురం ఎక్సైజ్ సిఐ లక్ష్మీదుర్గయ్య, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ వరదబాధితుల సహాయార్థం రూ.25 లక్షల నగదు, 71టన్నుల ఆహారధాన్యాలు

### - మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 06, ప్రభాతవార్త ప్రతినిధి:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అందించి రూ.25 లక్షల నగదుతో పాటు రూ.43 లక్షలు విలువ చేసే 71 టన్నుల ఆహార ధాన్యాలను పంపుతున్నట్లు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం పుట్టపర్తి సత్యమ్మ గుడి వద్ద వీటిని వరదబాధితుల సహాయార్థం 6 వాహనాలలో తరలించగా మాజీమంత్రితో పాటు టిడిపి నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. భయంకర వరదల్లో ఆస్తి, ధన, ప్రాణ నష్టం జరిగిందని, వారి కష్టాలను ప్రత్యక్షం చూసి చలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందరిలో ఒక నమ్మకాన్ని, ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ 10 రోజుల పాటు వరదప్రాంతాల్లోనే ప్రజల మధ్య తిరుగుతూ కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుతో వేలాది మంది మానవతా వాదులు వరదబాధితు సహాయార్థం ముందుకు వచ్చి తమ వంతుగా అండగా నిలుస్తున్నారని, అలాగే పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు సమిష్టిగా తమ వంతు సహకారం అందించారని, వారందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి టిడిపి నాయకులు బోయ రామాంజినేయులు, రత్నప్ప చౌదరి, శ్రీరామ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, బేకరీ నాయుడు, గంగిరెడ్డి, శ్రీరాములు, బిజెపి నాయకులు జ్యోతి ప్రసాద్, లాయర్ హరికృష్ణ, జనసేన, బిజెపి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గాయపడ్డ కార్యకర్తలను పరామర్శించిన పల్లె

మండల పరిధిలోని కంబాల పర్తి గ్రామంలో వైసిపి, టిడిపి వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడి చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్తలు వెంకటరాముడు, నరసింహులుల, వారి కుటుంబాలను మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు. కార్యకర్తలకు ధైర్యం చెప్పడంతో పాటు వారి వైద్య చికిత్సల నిమిత్తం పల్లె కొంత మేర ఆర్థిక సహాయం అందించారు.

## అలరించిన 'అమ్మ' తొలిదైవం విద్యార్థుల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు

### -దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్బంగా ఇందిరానగర్‌లో నిర్వహణ





శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఇస్తున్న అమ్మ తొలిదైవం విద్యార్థుల దృశ్యాలు

**ఉరవకొండ, అక్టోబర్ 6 ప్రభాతవార్త**
'అమ్మ' తొలిదైవం సంసా ౖ ృతిక సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ విద్యార్థుల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు అలరించాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో కొలువుదీర్చిన దుర్గామాతా అమ్మవారి సన్నిధిలో ఆదివారం రాత్రి సంస్థ వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు కొనసాగాయి. రాత్రి 8 గంటల ప్రాంతం నుండి అర్ధరాత్రి వరకు సంస్థ విద్యార్థులు భక్తి పాటలకు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను కట్టిపడేశాయి. అంతరించిపోతున్న శాస్త్రీయ నృత్యాలకు జీవం పోస్తూ కళామతల్లికి అమ్మ తొలిదైవం సంస్థ చేస్తున్న కృషిని ఆహుతులు పలువురు కొనియాడారు. ఇలాంటి సంస్థలకు, కళాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించి ప్రోత్సహించాలని కోరారు.

## స్మార్ట్‌మీటర్లను అడ్డుకుంటాం

**పుట్టపర్తి,అక్టోబర్ 06, ప్రభాతవార్త**
ప్రైవేటీకరణ విధానాలను అతివేగంగా విస్తరింప జేస్తున్న బిజెపి, దాని అంటకాగుతున్న టిడిపి కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్‌మీటర్లను బిగించడానికి సుతిమెత్తని ప్రచారం చేస్తోందని, ఈ విషప్రచారాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంఆధ్వర్యంలో అడ్డుకుంటామని ఆ సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు వేమనారాయణ, మహాదేవ్‌లు తెలియజేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన తెదేపా, నేడు అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఉరి తాళ్ళుగా మారే స్మార్ట్ మీటర్లను అమర్చాలని కుయుక్తులు పన్నుతోందన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే తాము ఉద్యమిస్తామన్నారు. మొండిగా స్మార్ట్‌మీటర్లను బిగిస్తే రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ఈ కూటమిప్రభుత్వం మిగిలిపోతుందన్నారు.

03ATP06_03ATP06.qxd 06-10-2024 PM 11:30 Page 1



# పుట్టపర్తిని సస్యశ్యామలం చేయడమే లక్ష్యం

## - శ్రీ విజ్ఞాన్ మస్తాన్ గృహప్రవేశ కార్యక్రమ సందర్భంలో మీడియాతో మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 6, ప్రభాతవార్త : పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం 193 చెరువులు హంద్రీనీవా జలాలుతో నిండడం...వారి స్వప్నాన్ని సాకారం చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తమ లక్ష్యం అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి వెల్లడించారు. మండల కేంద్రంలోని శ్రీ విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత కట్టుబడి మస్తాన్ వలి నూతన గృహప్రవేశ మహోత్సవానికి ఆదివారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో పల్లె మాట్లాడుతూ.... ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేస్తూ టిడిపి కూటమి ప్రభు త్వం ఇప్పటికే 100 రోజులు దిగ్విజయంగా పూర్తిచేసుకుందన్నారు.

జగన్ పాలనలో గాడి తప్పిన యంత్రాన్ని గాడిలో పెడుతూ చంద్రబాబు పాలనాదక్షతను చూపెడుతున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోది సహాకారంతో ఇప్పటికే వేల కోట్లు రాష్ట్రానికి తీసుకువచ్చార న్నారు. మహిళా మణులకు దీపావళి కానుకగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే బృహత్ కార్యాక్రమానికి శ్రీకారం చుడుతున్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు చంద్రబాబు కృత నిచ్చయంతో ఉన్నారని ఇం దులో ఎలాంటి అపహోకు తావు లేదని పల్లె స్పష్టం చేశారు. పల్లె వెంట జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్ జయ చంద్ర, విజ్ఞాన్ విద్యా సంస్థల అధినేత ఫక్రుద్దీన్, రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజి నప్ప, టిఎన్‌టియుసి నిజాం, ఖా జీ సాదిక్, శ్రీనివాస నాయ క్, ఎమ్మెల్యే పిఏ ముద్దు పాటి లక్ష్మినారాయణ, మాజీ మంత్రి పిఆర్వో సంతోష్‌రెడ్డి, రొద్దం శ్రీనివాస్, లక్ష్మి నారాయణరెడ్డి, మీసేవ సుధాకర్, బోర్‌వెల్ రమణ, శివారెడ్డి, తదితరులు ఉన్నారు.


మాజీ మంత్రి పల్లెతో మస్తాన్ దంపతులు

## శ్రీలలితత్రిపురసుందరి అలంకారంలో యల్లమ్మతల్లి

యాడికి, అక్టోబర్ 6 ప్రభాతవార్త


శ్రీలలితత్రిపుర సుందరిదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అమ్మవారి ఆల యాల్లో ఆదివారం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకన్య కాపరమేశ్వరిదేవి ఆలయంలో ఉదయం యాగశాల ప్రవేశము, మహా గణపతిపూజ, గంగపూజ, నవగ్రహ జపములు హోమం, దేవి అభిషే కం, రుద్రాభిషేకం, సుందరకాండ పారాయణము, సహస్ర కుంకుమార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. సాయంత్రం ప్రదోషపూజ, అంకురార్పణ శతనామ కుంకుమార్చన, అమ్మోరు పల్లకిసేవ, వేద పారాయణము, స్వస్తి పఠనము, విశేష హారతులు, తీర్థప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీకన్యకాపరమేశ్వరి అ మ్మవా రిని ప్రత్యేకంగా అలంకరించారు. రాయలచెరువు గ్రామంలోని యల్లమ్మతల్లి శ్రీలలితత్రిపురసుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రామరా జుపల్లి వద్దిరాల పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## 3 ఇసుక ట్రాక్టర్లు సీజ్

యాడికి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను ఆదివారం సీజ్ చేసినట్లు సిఐ ఈరన్న తెలిపారు. ఎటువంటి రికార్డులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో వెంటనే ట్రాక్టర్ డ్రైవర్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు.

## శ్రీగజలక్ష్మిదేవిగా దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారిశాలలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు శ్రీగజలక్ష్మిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకు లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అలాగే అమ్మవారిని శ్రీగజ లక్ష్మిదేవిగా అలంకరించారు. పెద్దఎత్తు న భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆల య నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు తలుపుల సురేంద్రనాథ్, ఉపాధ్యక్షులు వంకదార చిన్న మద్దులేటి, కార్యదర్శి జయవరం అశ్వర్థరంగయ్య, సంయుక్త కార్యదర్శి భూమా సుబ్రమణ్యం, కోశాధికారి కుప్పం రత్నమయ్య, భక్తులు పాల్గొన్నారు.


గజలక్ష్మి అలంకారంలో కన్యకాపరమేశ్వరిదేవి

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

యల్లనూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం క్రాస్‌లో ఆదివారం ఎస్ఐ శ్రీరామ్‌ప్రసాద్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆర్‌సిలు, లైసెన్స్‌లు, హెల్మెట్లు వుండాలన్నారు. ఆటోలు, జీపుల్లో పరిమితికి మించి ప్రయాణీకులను తరలించరాదన్నారు. అతివేగం ప్రమాదకరమన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం


వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నగరూరు గ్రామానికి చెందిన బట్ట రాజశేఖర్‌నాయుడు, బట్ట అని త దంపతులు తమ కుమార్తె చైత్రచౌదరి పుట్టినరోజును పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ముందుగా వృద్ధుల సమక్షంలో చైత్రచౌదరి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం చైత్రచౌదరిని వృద్ధులు, ఆశ్రమ నిర్వాహకురాలు ఆశీర్వదించారు. లీలావతి వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది అభాగ్యులకు ఆశ్రమం కల్పిస్తున్న నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణిని బట్ట రాజశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చైత్రచౌదరి కుటుంబసభ్యులు వెంకటలక్ష్మమ్మ, కేశవయ్య, నీలిమ, రవికుమార్, వికాస్ స్కూల్ రామకృష్ణ, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వనమోదు


బిజెపి సభ్యత్వ నమోదు చేయిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

పట్టణంలో బిజెపి నాయ కులు ఆదివారం బిజెపి సభ్య త్వ నమోదు కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ భారతదే శాన్ని ప్రపంచ దేశాల్లో నెంబర్ స్థానంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్రమోడి అహర్నిశలు శ్రమి స్తున్నారన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సాధించని ప్రగ తిని బిజెపి ప్రభుత్వం కేవలం 11 సంవత్సరాల్లో సాధించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోం దన్నారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం ప్రధాని నరేంద్రమోడి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కావునా జాతీయవాదాన్ని సిద్ధాంతంగా దేశ రక్షణనే లక్ష్యంగా భావించి ముందడుగు వేస్తున్న భారతీయ జనతాపార్టీ తలపెట్టిన సభ్యత్వ నమోదు మహాయజ్ఞంలో చేరి వికసిత్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మందాల శివ, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకంబగిరి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చుకోట శివ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగాయత్రిదేవి అలంకారంలో పరమేశ్వరి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త


శ్రీరాజరాజేశ్వ దేవిని అన్న పూర్ణదేవిగా అలంకరి ంచిన దృశ్యం

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు ఆదివారం శ్రీగాయత్రిదేవిగా భక్తులకు దర్శనమి చ్చారు. ఉదయం అర్చకులు చంద్రశేఖ ర్‌శర్మ, నందు స్వామి, రామకృష్ణశర్మలు అమ్మవారికి కుంకుమార్చనలు, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీగాయత్రిదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులకు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

## జిందాల్‌కు భూముల కేటాయింపుపై డీవైఎఫ్‌ఐ పాదయాత్ర


జిందాల్‌కు భూముల కేటాయింపు ఖండిస్తూ డీవైఎఫ్‌ఐ కార్యకర్తల పాదయాత్ర

బళ్లారి, అక్టోబర్06, ప్రభాతవార్త; తోరణగల్‌లోని జిందాల్ స్టీల్ ప్లాంట్‌సంస్థకు 3,667 ఎకరాల భూమిని కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వపు చర్యను ఖండిస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌ఐ)కు చెందిన వందలాది మంది కార్యకర్తలు చేపట్టిన పాదయాత్ర ఆదివారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి బసవరాజ పూజారి మాట్లాడుతూ కుడితిని భూ బాధితులు రెండు సంవత్సరాలుగా ఆందోళన ఆందోళన జరుపుతున్నా ప్రభుత్వం గానీ, స్థానిక ప్రజాప్రతినిధులు గానీ ఈ ప్రాంతం రైతులు చేపట్టిన పోరాటానికి స్పందించడంలేదని ఆరోపించారు. పరిశ్రమల కోసం రైతుల నుంచి స్వాధీన పరుచుకున్న వేలాది ఎకరాల భూములను నేటికీ బీడుగా ఉంచారని, పరిశ్రమలు రాకపోగా, రైతుల భూములు వారికి తిరిగి ఇవ్వడంలేదని, తగిన పరిహారం కూడా చెల్లించడంలేదని ఆరోపించారు. ఇప్పుడు మళ్లీ జిందాల్ సంస్థకు భూములు కేటాయించారని, రైతులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని, ఈ నేపథ్యంలో జిందాల్ సంస్థకు కేటాయించిన భూముల విక్రయ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంలో డీవైఎఫ్‌ఐకు చెందిన యు.ఎర్రిస్వామి, బైలా హనుమప్ప, జి.ఎన్.ఎర్రిస్వామి, ఎ.తిప్పేరుద్ర, మస్తాన్‌సాబ్, బి.పి.నవీన్, ఈడిగర మంజునాథస్వామి, తిప్పేస్వామి, నాగభూషణ్ తదితర వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

## బళ్లారి జిల్లాలో దంచి కొట్టిన వర్షం

### - పొంగి పొర్లిన వాగులు, చెరువులు...

### - నీట మునిగిన వాహనాలు..... ఒకరు మృతి


బళ్లారి జిల్లాలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి సండూరులోని ఇనుప ఖనిజం తవ్వకాల ప్రాంతంలో జలదిగ్బంధంలో చిక్కుకున్న మైన్స్ లారీల దృశ్యం

బళ్లారి, అక్టోబర్06, ప్రభాతవార్త; బళ్లారి నగరంతోపాటు జిల్లావ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు వర్షం దచ్చి కొట్టింది. దీంతో వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లడంతో పంట పొలాల్లోకి, రహదారుల మీద ప్రవహించి వాహనాలు చిక్కుకుపోయాయి. దీంతో అనేక రోడ్లపై సంచారం స్తంభించి ప్రజలు ఇక్కట్లకు గురయ్యారు. సండూరు, కూడ్లిగి తాలూకాల్లో వర్షాల ధాటికి రైతులు వేసుకున్న పంటలు కాస్త నీట మునిగి పాడై పోయాయి. సండూరులోని కుమారస్వామి ఇనుప ఖనిజం గనుల ప్రాంతంలో మైన్స్ లారీలు నిండా మునిగి జలదిగ్బందంలో చిక్కుకుపోవడంతో వాటిలో ఉన్న డ్రైవర్లు, క్లీనర్లు లారీలపైకి చేరుకుని రక్షణ కోసం ఎదురుచూశారు. పోలీసులు, స్థానికులు, అధికార యంత్రాంగం సురక్షితంగా వారిని ఒడ్డుకు తీసుకొచ్చారు. బళ్లారి తాలూకాలోని శంకరబండ గ్రామం సమీపంలో గల వంకలో నిండుగా వరదనీరు ప్రవహిస్తున్నా కారును దాటించే ప్రయత్నంలో నీటి ఉధృతికి చిక్కుకుని తాలూకా లోని విఘ్నేశ్వర క్యాంపుకు చెం దిన శివ్ అనే వ్యక్తి కారుతో పా టు వరదలో కొట్టుకుపోగా, కారు నుంచి బయటపడి చెట్టును ఆస రాగా చేసుకుని దానిపై కూర్చోగా గ్రామ ప్రజలు ఉదయం గుర్తించి అతడిని సురక్షితంగా వంక నీటి నుంచి బయటకు తీసుకొచ్చి చికిత్సకై నగరంలోని బిమ్స్ ఆస్పత్రికి చేర్చారు. అయితే చికిత్స పొందుతూ శివ్ మృతిచెందినట్లు రూరల్ స్టేషన్ పోలీసులు తెలిపారు. వరదనీటి ప్రమాదాల నుంచి బయటపడినా శివ్ మృతిచెందడం పట్ల గ్రామం లో విషాధ ఛాయలు అలుము కున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. జిల్లాలో రైతులు వేసుకున్న మిరప, వరి తదితర పంటలు స్వల్ప స్థాయిలో హానీకి గురైనట్లు సమాచారం.

CHANGE OF NAME
BYADAGERE SUBRAMANYAM SIVA KUMAR (OLD NAME) S/O BYADAGERE RATNAIAH SUBRAMANYAM,H.NO:2-32, AGALI-515311 (A.P).I HAVE CHANGED MY NAME FROM BYADAGERE SUBRAMANYAM SIVA KUMAR (OLD NAME) TO BYADAGERE SUBRAMANYAM SHIVA KUMAR (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED BYADAGERE SUBRAMANYAM SHIVA KUMAR (NEW NAME) FOR ALL PURPOSES.

CHANGE OF NAME
BYADAGERE MANJULA (OLD NAME) W/O BYADAGERE SHIVAKUMAR SUBRAMANYAM, H.NO:2-32, AGALI-515311 (A.P).I HAVE CHANGED MY NAME FROM BYADAGERE MANJULA (OLD NAME) TO BYADAGERE SHIVAKUMAR MANJULA (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED BYADAGERE SHIVAKUMAR MANJULA (NEW NAME) FOR ALL PURPOSES.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం


పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం


రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నంబుల పూలకుంట, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని జవకల, ఎన్‌పికుంట అర్బన్ గ్రామాలలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు వ్యవ సాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని నూతన పద్ధతిలో అవలంభిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందాలని పండించిన వ్యవసాయ ఉత్పత్తులను విలువ జోడింపు ద్వారా మంచి మార్కెటింగ్ పొంది అధిక ఆదాయాన్ని పొందగలరని వివరించడం జరిదగింది. అలాగే వివిధ పంట సాగులో రైతులుపాటించవలసిన ముఖ్యమైన యాజమాన్య పద్ధతులు అయినటువంటి లోతు దక్కులు చేసుకోవడం, నేలల ఆరోగ్యం కాపాడు కోవడం, మల్చింగ్ విధానం పాటించడం, పొలాలకు చెరువు మట్టి తోలుకో వడం, పొలాలకు గట్లు నిర్మించుకోవడం, బోర్వెల్ రీచార్జ్ బిట్స్ నిర్మించుకో వడం, కనీసం ఎకరా పొలంలో రెండు సెంట్లు ఫాంపాండు నిర్మించు కోవడం, జీవన ఎరువులు వాడటం, విత్తన శుద్ధి, కొత్త వంగడాల ఎంపిక, సమగ్ర ఎరువుల యాజ మాన్యం, అవసరమైన మేరా పురుగుమందుల వాడకం, ట్రైకోడెర్మా ప్రాముఖ్యత, కలుపు యాజమాన్యం, ప్రకృతి వ్యవసా యంపై ప్రాముఖ్యత, సేంద్రీయ ఎరువుల వాడకం, చీడపీడల నివారణ, జింక్ సల్ఫేట్, జిప్సంలో ఆవశ్యకత మొదలగు అంశా లపై ఆయా గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించి క్లుప్తంగా వివరించడం జరిగిం ది. అలాగే ఆయా గ్రామాల్లో వేరుశనగ సాగు చేసిన గంగిరెడ్డి అలాగే వరిసా గు చేసిన ఆంజినే యులునాయక్ పొలాలను సందర్శించి ఆయా పంటల్లో పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితోపాటు అనుబంధ శాఖలైన పశుసంవర్ధక శాఖ డాక్టర్ బాలనాయక్, పకృతి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మొదలగు వారందరూ ఆయా శాఖలకు సంబంధించి అమలు చేస్తున్న పథకాలు పాటిం చవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు శ్రీరాములు, గ్రామ వ్యవసాయ సహాయకు లతోపాటు సంబంధిత ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 6, ప్రభాతవార్త : మండలంలోని తంగే డుకుంట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పదవతరగతి 2006-07 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. 18 ఏళ్ల తురువాత ఎక్కడెక్కడో సిర్థపడ్డ వారంతా ఒక్క చోట చేరి యోగక్షేమాలు తెలు సుకున్నారు. గతం జ్ఞాపకాలు స్మరించుకుంటూ ఉత్సాహంగా గడిపారు. నాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు విశ్రాంత ఎంఈఓ జయచంద్రారెడ్డి, విశ్రాంత ప్రధానో పాధ్యాయులు చెన్నారెడ్డి, అవార్డు గ్రహీత రాధమ్మ, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, జనార్ధన, రవికుమార్, రమేష్; మధు, కరుణాకర్‌రెడ్డిలను పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పూర్వ విద్యార్థులు ప్రమీల, కౌశిక్, వెంకటరమణ, మురళి, నరసింహయ్య, ఆశ్విని, గుణపతి, నాగమణి, అశ్విని, వసుంధర, రేవతి, వనజ, ద్రాక్షాయిని తదితరులు పాల్గొన్నారు.


గురువులతో పూర్వవిద్యార్థులు

## రాజేంద్రప్రసాద్ కుమార్తె అంత్యక్రియల్లో పాల్గొన్న బాణా నాగేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ప్రముఖ సినీనటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి శనివారం గుండెపో టుతో మృతి చెందారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన గాయత్రి అంత్యక్రి యల్లో తాడిపత్రి పట్టణానికి చెందిన బిఎన్‌రెడ్డి ఫిలిమ్స్ అధినేత బాణా నాగేశ్వర్‌రెడ్డి పాల్గొని ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజేంద్రప్రసాద్ కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢసానుభూతి తెలిపారు.


గాయత్రి అంత్యక్రియల్లో పాల్గొన్న బాణా నాగేశ్వర్‌రెడ్డి

## శ్రీలలితత్రిపురసుందరిదేవిగా దర్శనమిచ్చిన శ్రీవిజయచౌడేశ్వరిదేవి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త


అమ్మవారిని అలంకరించిన దృశ్యం

పట్టణంలోని యల్లనూరురోడ్డులో వున్న శ్రీవిజయచౌడేశ్వరిదేవి అమ్మవారు దసరా శరన్నవత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీలలితత్రిపురసుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅన్నపూర్ణదేవి అలంకారంలో గాయత్రిమాత

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త


అమ్మవారిని శ్రీఅన్నపూర్ణదేవిగా అలంకరించిన దృశ్యం

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని సంజీవనగర్ జీరోరోడ్డులో వెలసిన శ్రీవేదమాతగాయత్రిదేవి అమ్మవారు ఆదివారం శ్రీఅన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు అమ్మవా రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీఅన్నపూర్ణదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## వన్యప్రాణాల వారోత్సవాలు


గ్రామ ప్రజలకు వన్యప్రాణాల గురించి అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ అధికారులు

నల్లచెరువు, అక్టోబర్ 06 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల పరిధిలో ని దామవాళ్లపల్లి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల అడవులలో వన్యప్రా ణాలను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని, అంతరించిపో తున్న అడవి జాతుల సంరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవం జరుపుకు టుంన్నామని, అంతర్జాతీయ వాణిజ్యం జాతుల మనుగడకు ముప్పు చూసుకోవడంలో ముఖ్యపాత్రను గుర్తించాలని, కలిగించకుండా వన్యప్రాణ సంరక్షణ కోసం ప్రభుత్వం 1972లో చట్టం తీసుకొచ్చిందని, వన్యప్రాణాలు సహజ పరివా పర్యావరణాన్ని పరిరక్షించడం మెరుగు పరుస్తుందని, జీవజాతులు కీలకం వాటిని కాపాడుకుంటూ పర్యావరణానికి మానవ శ్రేయస్సుకు అపహార ప్రయోజనాలు కలిగించే సహజ ప్రకృతి నిజమైన జీవ వైవిధ్యాన్ని కొనసాగిం చేందుకు ప్రభుత్వాలు వన్యప్రాణ వణ్యప్రాణి సంరక్షణ చట్టాలను రూపొంది ంచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలలో ఆర్.హరిప్రసాద్, జి.అనిల్‌కు మార్, వి.నాగరాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వకలయిక


కార్యక్రమంలో పాల్గొనన పూర్వవిద్యార్థులు

యాడికి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని ప్రైవేటు పాఠశాలలోని 2008-09 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పూర్వ విద్యార్థులు చదువులతల్లి సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ అత్యంత ప్రధానమని ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ అనేది మరువలేని మధురస్మృతి అన్నారు. అనంతరం అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తి తదితర వాటిని ఒకరికొకరు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు కారకుడైన పూర్వపు విద్యార్థి శ్రీకాంత్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గురువులు మునిస్వామి, నరేష్, జలజాక్షి, మోహన్‌ప్రసాద్, పూర్వ విద్యార్థులు రవికాంత్‌రెడ్డి, కవిత, అంకాలమ్మ, రాఘవేంద్ర, కమలేష్, రంగ, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించే కథలు

అనంతపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

మార్కెట్ వాస్తవ విలువలు ప్రజలకు తెలియకుండా పేదలను, నిరుపేదలను మార్కెట్ మాయాజాలం ఎలా పిప్పి చేస్తుందో, ఎలా దోపిడికి గురి చేస్తుందో వాస్తవ సంఘటన ఆధారంగా చూపించి కథలు అని వక్తలు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య వంకి రెడ్డి రెడ్డప్ప రెడ్డి చెరువు గండి జననాయక జయహే ది గ్రేట్ డిక్లెన్ కథలు పుస్తకాల ఆవిష్కరణ సభ స్థానిక ఎన్జీఓ హోంలో అరసం అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ది గ్రేట్ డిక్లెన్ కథల పుస్తకాన్ని సమీక్ష చేసి ప్రముఖ విమర్శకులు ఎన్.వేణుగోపాల ప్రసంగిస్తూ.. రచయిత ప్రపంచ సంక్షోభం వెనుక దాగి ఉన్న సమస్యల గురించి రాశారని, పౌరుడు వినియోగదారుడుగా, సరుకుకు ఎలా బలి అవుతున్నాడో, ప్రపంచీకరణ ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల మన సంస్కృతి ఎలా ధ్వంసం అవుతుందో ఈ కథలు తెలియజేస్తాయి అన్నారు. సరుకు ఆర్థిక వ్యవస్థ వ్యక్తిని ఎలా ఉక్కిరిబిక్కిరి చేస్తుందో ఆర్థిక కుట్రలు వీటన్నింటి పర్యవసానమే ఆచార్య వంకి రెడ్డి రెడ్డప్పరెడ్డి రచించిన ది గ్రేట్ డిక్లెన్ కథలు ఇవి మనిషజని సరుకు నుంచి విముక్తి చేసే కథలు అని కొనియాడారు. జననాయక జయహే నవలను సమీక్ష చేసిన డాక్టర్ పొదిలి నాగరాజు ప్రసంగిస్తూ, రాజకీయ వైజ్ఞానిక నవల అని తెలియజేస్తూ, ఎవరు సృజించని వినూత్న వస్తువుని వస్తువుగా చేసుకొని గొప్ప నవల రాసిన రెడ్డప్ప రెడ్డి భవిష్యత్తులో మరిన్ని నవలలు రాయాలని కోరారు. చెరువు గండి నవల సమీక్ష చేసిన డాక్టర్ కె.నాగేశ్వరాచారి ప్రసంగిస్తూ, ఈ కథల నిండా ప్రజల సమస్యలు నాయకులు అలాగే పెట్టుబడి దారి వ్యవస్థ ప్రజలను ఎలా పీడిస్తున్నదో తెలియజేసే గొప్ప నవలని అని కొనియాడారు. ముఖ్య అతిథిగా హాజరై



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి ప్రసంగిస్తూ, సమా జంలోని సమస్యలు అనేక రూ పాలుగా మన ముందు కనిపి స్తున్న సందర్భంలో రెడ్డ ప్పరెడ్డి గొప్ప సాహిత్యాన్ని తెలుగు సాహిత్యానికి అందించాలని కొనియాడారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బండి నారాయ ణస్వామి, డాక్టర్ శాంతి నారాయణ, జి.నిర్మల రాణి మూడు పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నిర్వాహ కులు డాక్టర్ నానీల నాగేంద్ర, డాక్టర్ తన్నీరు నాగేంద్ర, పూజారి ఈరన్న, అమర్ నాథ్‌రె డ్డి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆచార్య జి.శ్రీధర్, ఎం.ముని నారాయణప్ప, జి.వి.రమణ, గోసల నారాయణస్వామి, డాక్టర్ జూటూరు షరీఫ్, రియాజుద్దీన్, టి.రాజా రామ్, టివి రెడ్డి, అప్పిరెడ్డి హరినా థ్‌రెడ్డి, సద్దలపల్లి చిదంబరరెడ్డి, ఏ.ఓబు లపతి, నిమ్మల వరప్రసాద్ తదితరులు హాజరైరయ్యారు.

# హక్కుల సాధనకు కలిసి కట్టుగా ముందుకు సాగుదాం

## - రెడ్ల సమైఖ్యతా సంఘం నూతన కమిటీ ఎన్నిక

పామిడి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

హక్కుల సాధనకు కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని రెడ్ల సమైఖ్యతా సంఘం అధ్యక్ష, కార్యదర్శిలు పెమ్మక రాజగోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పెన్షనర్స్ అసోషియేషన్ కార్యాలయంలో ఆదివారం బొల్లు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రెడ్ల సమైఖ్యతాసంఘం సమావేశంలో ఎం.హెచ్.పుల్లారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. రెడ్ల సమైఖ్యతా సంఘం నూతన అధ్యక్షులుగా పెమ్మక ర ఆజగోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథా న్ని అల వర్చుకోవాలని తెలిపారు. సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజాభ్యు న్నతికి పాటుపడతామన్నారు. రెడ్ల కులస్తుల అభివృద్దే మా లక్ష్యం అని మమ్మల్ని అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం రెడ్ల కులస్తులందరూ కలిసి పెమ్మక రాజగో పాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిని ఘన ంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ల సమైఖ్యతా సం ఘం నాయకులు, ముసలిరెడ్డి, ఆదిరెడ్డి, మధుసూధన్‌రె డ్డి, తిరుపాల్‌రెడ్డి, వెం కట్రామి రెడ్డి, సూర్య నారాయ ణరెడ్డి, సుంకిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నారపరెడ్డి, నల్లపరెడ్డి, మారుతి వర ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూతన అధ్యక్ష, కార్యదర్శిలను సన్మాని స్తున్న రెడ్ల సమైఖ్యతా సంఘం నాయకులు

# రోడ్డుపై నిలిచిన వర్షం నీరు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఆత్మకూరు

అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఆత్మకూరు మండల కేంద్రంలో చిన్నపాటి వర్షాలకే రోడ్లపై నీరు నిల్వచే రడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆత్మ కూరులోని ప్రధాన రహదారి అయిన కళ్యాణదుర్గం రోడ్డు,స్టేట్ బ్యాంక్ వెళ్లె రోడ్డు చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నీరు నిల్వవు ండంతో



రోడ్డుపై నిలిచిన వర్షంనీరు

అటువెళ్ళె ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. సిమెంట్ రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజ్ కాలువ లేకపోవడంతో రోడ్డుపైనే నీరు నిలబడి ఉంటుందని కొంత మంది వాపోయారు.డ్రైనేజ్ వ్యవస్థ స్తంభించడంతో నీరు పోవుటకు దారిలేక,నీళ్లన్నీ ప్రక్కనే ఉన్న ఇళ్లలోకి చేరుతుందని రోడ్డు ప్రక్కన గత కుటుంబల సభ్యులు ఆవేదన వ్యక్తపరి చారు. వాహనాలు రాకపోక సమ యంలో పాదచారులకు ఇబ్బందులు పడుతు న్నారు.అధికారులకు పలుమార్లు తెలి యజేసిన పూడ్చిన డ్రైనేజీని సరిచేయ డంలేదని బాధితులు మండిప డ్డారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు డ్రైనేజీని శుభ్రం చేసి రోడ్డుపై నీరు లేకుండా చూడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# మోసం హామీలతో చంద్రబాబుపాలన : ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో అంబేద్కర్ భవన్‌లో రెండవ రోజు ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి సమావేశాలు ప్రారంభమైంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు రాంభూపాల్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకుడు రాంభూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలో రాకముందు అనేక హామీలతో నారా లోకేష్ అధికారంలో యువ గళం పాదయాత్ర సందర్భంగా నారాలోకేష్ అమ్మఒడి పేరు మారుస్తూ తల్లికి వందనం పేరుతో మేము అధికారంలోకి వస్తే ప్రతి ఇంటిలో



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు రాంభూపాల్

ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి 15000 రూ పాయలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. తప్పుడు హామీలు గురించి ప్రభు త్వంని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కార్య దర్శిలు ప్రసన్న కుమార్, అశోక్ ఉపాధ్యక్షులు పరమేష్, రామ్మోహన్, కిరణ్, వినోద్, వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, రవి, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్నీస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

అనంతపురం, కడప, కర్నూలు, తిరుపతి నాలుగు జిల్లాల సిహెచ్ టెన్నిస్ అకాడమీలో జరుగుతున్న ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌కు ప్రత్యేక అతిథి డాక్టర్ అంజనీకుమార్ ముఖ్య అతిథిగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచర్ల హరి పాల్గొని



విజేతలకు బహుమతులు అందజేసిన దృశ్యం

విజేతలకు మోమెంటోలు,మెడల్స్ ఇచ్చి క్రీడాకా రులకు అభినందనలు తెలియజేశారు. అండర్ 8 విన్నర్ నిధి రన్నర్ నిహాన్ ఆదిత్య, అండర్-10 విన్నర్ ఆదిత్య, రన్నర్‌గా నిధి, అండర్-12 విన్నదర్‌గా ధీరజ్, రన్నర్‌గా ఆనం నిలిచారు. ఈ కార్యక్రమాన్ని అనంత పురం ద్వారకా విల్లాస్ ఎదురుగా ఉన్నఇ సిహెచ్ టెన్నిస్ అకాడమి కోచ్ హరి కిషోర్‌కు, ప్రసాద్‌కి అభినందనలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో బహుజన, యువసేన, జాతీయ అధ్యక్షులు శంకర్, కుల్లాయప్ప, జలంధర్, మేఘనాథ్, చౌడప్ప, శశిధర్ పాల్గొన్న క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు గొర్రెల కాపరి మృతి

## - గ్రామంలో అలుముకున్న విషాధ ఛాయలు

శింగనమల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం పిడుగు పాటుకు గుర్రై గొర్రెల కాపరి ఆర్.బోయ శంకర్ (23) మృతి చెందాడు. గ్రామానికి చెందిన రుషింగప్ప గారి బొజ్జప్పకు ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు బోయ శంకర్ గొర్రెలు మేపు తుండగా ఆదివారం సాయంత్రం వ ర్షం రావడంతో వేప చెట్టు కిందకి వెళ్లడం తో పిడుగుపాటుకు గుర్రై



పిడుగు పాటుకు గుర్రై మృతి చెందిన శంకర్

అక్కడికక్కడే మృతి చెందాడు. శింగనమలలో మొదటిసారి పిడుగుపాటుకు గుర్రై యువ కుడు మృతి చెందిన సంఘటనతో గ్రామంలో విషాధఛాయలు నెలకొన్నాయి.

## శ్రీ వేంకటేశ్వరస్వామిగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

పామిడి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దసరా శరన్నవరా త్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీ వేంకటేశ్వరస్వా మిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఏడు కొండలవాడ వెంకటరమణ గోవింద గోవింద అంటూ భక్తులు కీర్తి స్తూ వాసవి మాతకు జైజై నినాదాలు చేశ్వారు. సర్వ దేవతల భక్తి గీతాలు పాడుతూ వేకువ కాల బిందెసేవ జలాలు పెన్నటి గడ్డ బోగేశ్వరస్వామి ఆలయం నుండి మేళతాళాలతో తీసుకొచ్చి అభిషేకం, కుంకు మార్చన చేశారు. శ్రీ వేంకటేశ్వరస్వామిగా దర్శనమి స్తున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఇదిలా ఉండగా శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలోని శ్రీ ప్రసన్న పార్వతి మూల విరాట్ అమ్మవారిని శ్రీ లలిత త్రిపుర సుందరి అలంకరణ చేశారు. శ్రీ చక్ర కుంకుమార్చన చేశారు.



శ్రీ వేంకటేశ్వర స్వామిగా దర్శనమిస్తున్న శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారు

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

## - బెస్త గోపాల్ కుటుంబానికి నిత్యవసర సరుకులు రూ.15వేలు అందజేత

పామిడి,

అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఇటీవల మృతి చెందిన బెస్త గోపాల్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటూ ఆదుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం తన యుడు పామిడి



మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులు నగదును అందజేస్తున్న దృశ్యం

ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు ఆదివారం టిడిపి శ్రేణులు మృతుని కుటుంబానికి రూ.15వేల నగదు నిత్య వసర సరుకులను అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బొల్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. టిడిపి కార్యకర్త బెస్తగో పాల్ మృతి చెందడం బాధాకరం అన్నారు. అందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మీకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మృతుని కుటుంబానికి భరోసా కల్పించారు. టిడిపి నాయకులు బొమ్మామోహన్, కుమార్, శ్రీరాములు, రంగనాయకులు, హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితాంబిక అలంకరణలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

ఆత్మకూరు,

అక్టోబర్ 6 ప్రభాతవార్త

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ లలితాంబిక దేవి గా అలంకారించారు.ఉదయం అమ్మవారికి అభిషేకా ం, ప్రత్యేక పూజలు, లలిత సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకొ ని,మొక్కులు తీర్చుకున్నారు.పూజ కార్యక్ర మం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



శ్రీ లలితాంబిక దేవిగా భక్తులకు దర్శినమిచ్చిన కన్యకా పరమేశ్వరి

## శ్రీ సుబ్రమణేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

ఆత్మకూరు,

అక్టోబర్ 6 ప్రభాతవార్త

పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి బాబు తెలి యజేశారు. స్వామి వారికి పాలాభిషేకం,పంచా మృతాభిషే కం,ఆకు పూజ అర్చన మహనైవేద్యం,మహ మంగహరతి, కుజదోష, కాలసర్పదోష నివారణ కొరకు శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి మూల మంత్ర బీజాక్షర హోమం నిర్వహిం చడమైంది.భక్తులు స్వామి వారి అభిషేకం,హోమంలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి అభిషేకం ఫోటోలు

## దసరా సెలవులు - పిల్లలపై కన్నేసి ఉంచండి

శింగనమల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

దసరా సెలవులు కావడంతో ఇంటి వద్ద ఉంటున్న పిల్లలపై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఉంది. శనివారం ఎమ్మిగనూ రులో ఈతకు వెళ్లి ఒకరు, బహిర్భూమికి వెళ్లి నీటికుంటలో పడి ఇద్దరు



పిల్లలు ఈత కొడుతున్న (ఫైల్‌ఫోటో)

అన్నద మ్ములు మృతి చెందారు, పిల్లలు ఆడు కుంటూ కూల్‌డ్రింక్ అనుకుని పురు గుల మందు తాగి మృతిచెందారు. ఇలాంటి ఘటనలు జరగకుండా తోటి పిల్లలతో కలిసి మన పిల్లలు ఏం చేస్తున్నారు. ఎక్కడికి వెళ్తున్నారని సెలవులు ముగిసేంత వరకు తల్లిదండ్రులు గమనిస్తుండాలి.

# రేషన్ గోడౌన్లలో తూకాల గోల్‌మాల్

## - తక్కువ తూకాలతో రేషన్‌షాపులకు సరఫరా - రేషన్ గోడౌన్ల అధికారుల నిర్లక్ష్యం తగదు - రేషన్ గోడౌన్ వ్యవహారాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళతాం - జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

రేషన్ గోడౌన్‌లో తూకాల వ్యవహారంలో గోల్‌మాల్ జరుగుతోందని జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు అందాల్సిన రేషన్‌షాపు తూకాల్లో తేడాలు వున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సంబంధించి అధికారిని వివరణ కోరగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అధికారిపై అసహనం వ్యక్తం చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలోని రేషన్‌గోడౌన్ నుండి రేషన్ షాపులకు తక్కువ తూకంతో రేషన్ సరఫరా చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై గోడౌన్ అధికారిని వివరణ కోరగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నారు. రేషన్‌ను తక్కువ తూకంతో రేషన్‌షాపులకు సరఫరా చేస్తే స్టోర్ డీలర్లు రేషన్‌ను లబ్దిదారులకు రెండు కిలోలు తక్కువ పంపిణీ చేస్తున్నారని లబ్దిదారులు వాపోతున్నా రన్నారు. ఈ వ్యవ హారంపై స్థానిక ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అందరికి అందుబాటులో వుండే విధంగా ఇసుక పంపిణీ విధానాన్ని అమలు చేస్తుందని, అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని అక్రమ ఇసుకాసు రులను ఆయన హెచ్చరించారు.



మీడియాతో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

## శ్రీలలిత త్రిపుర సుందరి దేవి రూపంలో అలంకరణతో అమ్మవారు దర్శనం

అనంతపురం అర్బన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

స్థానిక సుభాష్‌రోడ్డులోగల శ్రీకృష్ణదేవరాయ భవన్ ప్రాంగణంలో నాల్గవ రోజు దేవీ నవరాత్రుల మహోత్సవంలో భాగంగా శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో అలంకరణతో అమ్మవారు దర్శనమించారు. ఆదివారం



శ్రీలలిత త్రిపుర సుందరి దేవి రూపంలో అలంకరణతో అమ్మవారు

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిసి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి అమ్మవారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేవి నవరాత్రి ఉత్సవాలను అర్బన్ బ్యాంక్ వారు నిర్వహించారు. చాలా శుభ పరిణామం అందులో భాగంగా నాకు అమ్మవారి దర్శనం భాగ్యం కలిగించినందుకు అనంతపురం అర్బన్ బ్యాంకు పాలకవర్గ సభ్యులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోల్డ్ బాషా, పాలక వర్గ సభ్యులు రొళ్ల భాస్కర్, మాగిశెట్టి, చంద్రశేఖర్, కృష్ణకుమార్, బావిగడ్డి రమణయ్య, సుంకర రమేష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్మీకి బోయలపట్ల ఎన్నాళ్లు ఈ వివక్ష

అనంతపురం అర్బన్,

అక్టోబర్ 6 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన రిజర్వేషన్ల అంశంలో ఏ జాతికి లేని ఏజెన్సీ ప్రాంతం, మైదాన ప్రాంతం అనే అశాస్త్రీ యమైన రిజర్వేషన్ల నిబంధన వాల్మీకి బోయల జాతిలో మాత్రమే అమలు చేయడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఏమిటని ప్రశ్నించారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెడిపోతుల కేశవ మీడియాతో మాట్లాడుతూ.. 2024 పార్లమెంట్ శాసనసభ



చెడిపోతుల కేశవ

ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వాన్ని నమ్మి రాష్ట్రంలోని లక్ష లాది వాల్మీకి బోయలు ఓట్లు వేశారని, అలాంటి మమ్మల్ని నట్టేట ముంచకండి అని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకుల రిజర్వేషన్ల అంశంలో రాజ్యాంగం అనుసరించి అధికరణ 14, 15, 16, 29(1) మరియు 342లను వెంటనే అమలు చేయాలని ఎన్డీయే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైదాన ప్రాంత వాల్మీకి బోయలకు రాబోయే వాల్మీకి జయంతిలోపు అనగా ఈ నెల 17 తేదీలోపు తగు నిర్ణయం తీసుకోకపోతే భారీ మూల్యంచెల్లించుకోక తప్పదని ఎన్డీ ఏ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వాల్మీకి బోయలకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో లక్షల మంది వాల్మీకి బోయల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని వారు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# ఉత్తమ ఆంగ్ల ఉపాధ్యాయునికి ఘన సత్కారం

అనంతపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

రాజమండ్రి గోదావరి టాలెంట్ టెస్ట్ నిర్వహకులు ఆదర్శ గురు వులకు సత్కార సమారోహం అనే కార్యక్రమాన్ని చాలా ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహి ంచారు. ఇందులో భాగ ంగా స్థానిక సివిఆర్ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేయు చున్న టువంటి మండల్లి కిషోర్ కుమార్‌ని ఆదర్శ గురువు పురస్కారంతో సన్మానిం చడం జరి గింది. ఈ సన్మానాన్ని వారు రాజమండ్రి డీఈఓ, కాకతీయ యూనివ ర్సిటీ రిజిస్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ గౌరవా న్ని పొంది నటువంటి మండ్లి కుమార్‌కి పాఠశాల యాజమాన్యం అభిన ందనలు తెలియజేశారు.



మండల్లి కిషోర్‌కుమార్‌ని సన్మానిస్తున్న దృశ్యం

# ప్రమాదవశాత్తు కారు బోల్తా

## - ఇద్దరు మృతి - ఐదు మంది తీవ్రగాయాలు



ప్రమాదంలో కారు ధ్వంసమైన దృశ్యం



మృతి చెందిన దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

లేపాక్షి మండలం చోళసముద్రం సమీపంలో వైజంక్షన్ వద్ద ప్రమాదవశాత్తు కారు బోల్తాపడిన సంఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో ఐదు మందికి తీవ్రగాయాలయ్యాయి. ఎఎస్ఐ సర్పుద్దిన్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మడకశిరలో బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నూతన భవన ప్రారంభోత్సవానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో లేపాక్షి మండలం చోళసముద్రం గ్రామ సమీపంలోని వైజంక్షన్ వద్ద ప్రమాదవశాత్తు కారు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో బిసలమానేపల్లి గ్రామానికి చెందిన సరస్వతమ్మ (57), శనగానపల్లికి చెందిన నారాయణమ్మ (65) మృతి చెందగా, బిసలమానేపల్లికి చెందిన నారాయణమ్మ తీవ్రంగా గాయపడగా ఆమెను చికిత్స నిమిత్తం బెంగుళూరుకు తరలించారు. లేపాక్షి గ్రామానికి చెందిన ఈడిగ అంజనప్ప, సరస్వతమ్మ, లక్ష్మమ్మలకు తీవ్రగాయాలయ్యాయి. అదేవిధంగా బ్రహ్మకుమారి రాజేశ్వరి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆమెను మెరుగైన వైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు. లక్ష్మమ్మకు వెన్నెముక దెబ్బతినడంతో ఆమె హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

## నార్పలలో బజెపి సభ్యత్వం ప్రారంభం

నార్పల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని నార్పల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కమ్మరి కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా నియోజ కవర్గం కో కన్వీనర్ కుందు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో పుట్లూరు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, రామ్మో హన్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వం నిర్వహిస్తున్న దృశ్యం

## చౌడేశ్వరి దేవి..శ్రీలలిత త్రిపుర సుందరి దేవిగా

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

అనంతపురం నగరం గుత్తి రోడ్డు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా 4వ రోజు శ్రీలలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు భకులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భ ంగా ఆదివారం ఉదయం నుంచే భక్తాదులు అమ్మవారిని దర్శించు కోవడానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.



చౌడేశ్వరి దేవి..శ్రీలలిత త్రిపుర సుందరి దేవిగా దర్శనం

# లలితత్రిపురసుందరిదేవి అలంకారంలో అమ్మవారు

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనంత పురం అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు ఆదివారం లలితత్రి పురసుం దరి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాలకు ఐసిడిఎస్ పిడి శ్రీదేవి హాజరై పూ జల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాలు అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా శుభ పరిణామమన్నారు. ఇందులో భాగంగా తనకు అమ్మవారి దర్శన భాగ్యం కలిగించినందుకు అనంతపురం అర్బన్‌బ్యాంకు పాలకవర్గం వారికి ధన్య వాదాలు తెలియచేశారు. వ్యాపారలావాదేవీలతో పాటు సామాజిక స్పృహ కలిగి వుండి సేవా కార్యక్రమాలతో పాటు ఇలా ఉత్సవాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఆ అమ్మవారి కరు ణాకృపదయతో జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఉత్తమ కో ఆపరేటీవ్ బ్యా ంకుగా అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. మహిళలకు పొదుపు ఆర్థిక పురోగతికి మేలుకొలుపు అని ఆమె పేర్కొన్నారు. అనంతరం నిర్వహి ంచిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ మురళీధర్, వైస్‌చైర్మన్ వడ్డే వెంకటాద్రి, గోల్డ్ బాష, పాలకవర్గం సభ్యులు రోళ్ల భాస్కర్, మాగిశెట్టి చంద్రశేఖర్, కృష్ణకుమార్, బావిగడ్డి రమణయ్య, సుంకర రమేష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న దృశ్యం

## సర్వ భూపాల వాహనంపై సాక్షాత్కరించిన శ్రీనివాసుడు

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

నగరంఒలని ఆర్‌ఎఫ్‌రోడ్డులోగల శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కలి యుగ వైకుంఠుడు శ్రీనివాసులు సర్వ భూపాల వాహనంపై అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతి అభిషేకాలు వివిధ అలంకరణ చేశారు. సాయంత్రం స్వామివారు వివిధ పుష్పమాలతోపట్టు పితాంబరాలతో అలంకరించుకొని భక్తులకు సాక్షాత్కరించారు.

# ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తాడిపత్రి ప్రతినిధులు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

విజయవాడలోని బందర్‌రోడ్డులోని కాకాని భవన్‌లో ఉత్తమ సేవా అవార్డులను హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ప్రతినిధులు ఆదివారం జాతీయస్థాయిలో ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. ఈ అవార్డులను మదర్‌థెరిస్సా బెస్ట్ హుమ్యా నిటీ ఆధ్వర్యంలో అందచేశారు. ఈ అవార్డులను జాతీయ అధ్యక్షులు అయ్యప్ప, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా చేతుల మీదుగా ఉమెన్ రైట్స్ ఆర్గనైజేషన్ వైస్‌చైర్మన్ బాష, రాష్ట్ర యూత్ పోర్ట్ ఇన్‌చార్జ్ ఆలూరు ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర యూత్ వైస్‌ప్రెసిడెంట్ అగ్గిరప్ప, జిల్లా సెక్రెటరీ సాధిక్‌బాష, రాఘవేంద్ర, శివ ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నట్లు వారు పేర్కొన్నారు.



ఉత్తమ సేవా అవార్డులను అందుకున్న వారు

# నాపై వచ్చిన కథనాలు అవాస్తవాలు

## - టిడిపి నాయకులు నలుబోలు మధురాయల్

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

తన పరువుకు భంగం వాటిల్లేలా కొంత మంది లేనిపోని ఆరోపణలు చేస్తూ ఓ దినపత్రికలో కథనాలు వచ్చేలా చూస్తున్నారని ఇవన్నీ అవాస్త వాలని తెలుగు దేశంపార్టీ సీనియర్ నాయ కులు నలుబోలు మధురాయల్ పేర్కొ న్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురం నగరంలో తాను ఎక్కడ భూ కబ్జాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు చేయలేదన్నారు. తాను కబ్జాలు చేయ లేదని పేద ప్రజలకు దానధర్మాలు చేశానని గుర్తు చేశారు. తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొంత మంది ఇలాంటి నీచపు రాజకీయాలు చేస్తూ పత్రికల్లో తప్పుడు సమాచారం చేస్తున్నారన్నారు. ఎవరైనా కానీ తన వార్డులోకి వచ్చి విచారణ చేసుకోవచ్చని ఆయన సూచించారు.



మాట్లాడుతున్న నలుబోలు మధురాయల్